## భక్తుల సందడితో శ్రీశైలం మల్లన్న క్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిరి ్లంగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల సందండితో క్యూలైన్లన్ని రద్దిని తలపించాయి. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యాంలోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది. ఎక్కడ చూసి భకు ్తలు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వహణాదికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట్ల్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకున్నారు.

## శ్రీశైలం అటవి ప్రాంతంలో పెద్ద పులి సంచారం..!

**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రబాతవార్త :**
శ్రీశైలక్షేత్రంలో భ్రామరి పుష్పవనం సమీపంలో అదివారంనాడు పెద్ద పులి ప్రత్యక్షం అయింది. డంపుయార్డు దగ్గర జెసిపితో భూమి చదును చేస్తుండడంతో అక్కడ పనిచేస్తున్న కూలిల కంటపడడంతో జెసిపి డ్రైవర్ దగ్గర ఉన్న చరవాణిలో రికార్డు చేయడం జరిగింది. పులి అకసా ్మత్తుగా వారి కంటపడడంతో ఓకింత భయోదళనకు గురిఅయా ్యరు. కూలిల కదలికలను పసిగట్టిన పెద్దపులి కొంచం సేపు అటుఇటు తిరిగి తిరిగి అటవిప్రాంతంలోకి పోవడం జరిగింది. ఈ నేపధ్యాంలోనే పెద్ద పులి సంచారంతో స్థానికుల్లో భయోంధళన మొదలైంది. గతంలో కూడా శ్రీశైలంలో నివాసం ఉండే ఓ పూజారి ఇంట్లోకి కూడా చిరుతపులి వచ్చిన సంగతి సిసి కేమేరాల్లో రికార్డు అయిన సంగతి పాఠకులకు విధితమే. పులి సంచారంపై విషయం తెలుసుకున్న స్థానిక అటవిశాఖ అధికారులు అప్రమత్తం అయి సంఘటన స్థలికి చేరుకోని పెద్దపులి ఎక్కడి నుండి వచ్చింది ఎటువైపు మరల వెల్లింది అని విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. పులి సంచారంతో సా ్థనికులు కూడా ఏవ్వరు కూడా అటవిప్రాంతం వైపు వెళ్లవద్దు అని స్థానికులకు అటవిశాఖ అదికారులు అప్రమత్తం చేయడం జరుగుతుంది. జనసంచారంలోకి రాకుండా అటవిశాఖ అదికారులు చర్యలకు సిద్దమవుతున్నారు.




# ఉపాధ్యాయ బదిలీల గందరగోళం.. సర్దుబాటుపై నిరసన గళం..!

- సర్ప్లస్ పోస్టులు ఎంపిఎస్, హెచ్ఎంఓ క్లస్టర్ పోస్టులుగా మార్పు..
- 1 నుండి 10 తరగతులుంటే హైస్కూల్లో ఒక్కరే హెచ్ఎం..
- క్లస్టర్ స్థాయి విద్య ఉపాధ్యాయ పోస్టులు ఏర్పాటు..
- తొమ్మిది రకాలుగా బడులు విభజన..
- ఇదేం పోస్టుల విభజన అంటూ భగ్గుమంటున్న ఉపాధ్యాయులు..
- బదిలీలపై పలు చోట్ల ఉపాధ్యాయుల నిరసన గళం..

"అన్ని వ్యవస్థల కన్న విద్యావ్యవస్థ చాలా ముఖ్యమైనది.. విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉంటే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యావ్యవస్థలో పలుసంస్కరణలు చేపట్టింది.. అందుకు అనుగుణంగా పలు నూతన మార్పులు తీసుకురావడం జరిగింది.. ముఖ్యంగాగత వైకాపా ప్రభుత్వ హయాలంలో ఉన్న జీవో 117ను తొలగించి విద్యా వ్యవస్థను తిరిగి వ్యవస్థీకరించాలని భావించి టీచర్ల సర్దుబాటుపై ఉత్తర్వులుజారీ చేసింది..రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ చేపట్టి, ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలలతో పాటు మున్సిపల్పాఠశాలలను ఒకేసారి బదిలీల ప్రక్రియలో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించింది.. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా బదిలీల ప్రక్రియకు రంగం సిద్ధం చేసింది.. తొమ్మిది రకాల స్కూళ్ల విభజన వలన ఉపాధ్యాయులు అత్యధికంగా నష్టపోతున్నారని ఉపాధ్యాయ సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి.. దీనిపై ర్త్రాష వ్యాప్తంగానిరసన గళం వ్యక్తం చేస్తున్నారు.. బదిలీల ప్రక్రియపై పునరాలోచించాలని డిమాండ్ కూడా చేస్తున్నారు"..

**కోసిగి, మే 18, ప్రభాతవార్త**
**బదిలీల ప్రక్రియపై మార్గదర్శకాలు:**
రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం నుండి పాఠశాలలను పునర్ వ్యవస్థీకరణ చేసేలా ప్రణాళిక చేపట్టింది.. ఇందులో భాగంగా జిల్లాలపునర్విభజన చేపట్టినప్పటికీ రాష్ట్రపతి ఉత్తర్వులు రాకపోవడంతో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ చేపట్టనున్నట్లు ప్రభుత్వంప్రకటించింది..





దీనిలో భాగంగా బదిలీల ప్రక్రియకు ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించడం జరిగింది.. ప్రస్తుతం చేపట్టే బదిలీలు త్వరితగతిన పూర్తిచేసి రానున్న విద్యా సంవత్సరం నాటికి ఉపాధ్యాయుల కొరత లేని పాఠశాలలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.. ఈ ఏడాదిమే 31 నాటికి రిటైర్డ్ అవుతున్న వారి ఖాళీలతో సహా పూర్తి ఖాళీలను భర్తీ చేస్తారు.. తప్పని సరిగా బదిలీ కావల్సిన వారి స్థానాలను కౌన్సిలింగ్లో చూపిస్తారు.. ఏడాది అంతకుమించి అనధికారికంగా గైర్హాజరైన ఉపాధ్యాయ స్థానాలను బదిలీల ద్వారా భర్తీ చేస్తారు.. ఉన్నత చదువుల కోసంఉపాధ్యాయులు దీర్ఘకాల సెలవులను తీసుకుంటే వాటిని ఖాళీలుగా చూపిస్తారు బదిలీల కౌన్సిలింగ్తో వచ్చే వాటిని ఖాళీలుగా చూపుతారు.. ఉమ్మడిజిల్లాలోని ఖాళీలను అవసరాల మేరకు మండలాలకు సర్దుబాటు చేస్తారు.. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలుగా ఉద్యోగున్నతి కల్పిస్తారు అని ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది..


**పాఠశాలలుగా విభజనతో ఇబ్బందులుండోచ్చు:**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విభజన పూర్తయింది..మొత్తం 9 రకాల పాఠశాలల వ్యవస్థను ఏ ం ా ్ప ట ు చేసారు.. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను సైతం సర్దుబాటు చేస్తూ ప్రభుత్వం 19, 20, 21 జీవోలను జారీ చేసింది.. పాఠశాల వర్గీకరణ, బోధనా సిబ్బంది, వ్యవస్థీకరణ, పోస్టుల పంపిణీ విధివిధానాలను వేరువేరుగా పేర్కొంది..ఈ విభజన రాబోయే విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్ మున్సిపల్, గిరిజన, సంక్షేమశాఖ పాఠశాలలకు వర్తించనున్నదని ప్రభుత్వం ప్రకటించింది.. నూతన బడుల విధానానికి అనుగుణంగా పోస్టుల హేతు బద్దీకరించారు.. నూతన విధానంలో ఫౌండేషన్ స్కూల్లో 30 మంది విద్యార్థులకు ఒక టీచరును కేటాయిస్తారు.. 31-60 మంది విద్యార్థులుంటే రెండో..

• వివరాలు 2లో

## ఎపిలో ముగిసిన ఎండాకాలం..!

**- రుతుపవనాల ఆగమనమే తరువాయి**

**నంద్యాల, మే 18, ప్రభాతవార్త ప్రతినిధి**
ఎపిలోని అనేక ప్రాంతాల్లో సోమవారంతో వేసవి ముగుస్తున్నందున రాయలసీమకు ఈ వారాం తంలో ఓతుఫాను రానుంది. దక్షణ బంగాళాఖాతం లోని అల్పపీడన ద్రోణి మంగళవారం నాటికి తిరుపతి-నెల్లూరు వైపు చేరుకోనుంది. ఈ ప్రభావంతో రేపు రాయలసీమలోని అనంతపురం, సత్యసాయి, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో ఉరుములతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వాతావరణం ఎండగా ఉండి సాయంత్రం, రాత్రి సమయంలో తీవ్ర ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశముంది. కోస్తా ఆంధ్రప్రదేశ్లో తిరుపతి నుంచి శ్రీకాకుళం వరకు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వర్షాలు కురుస్తాయి. తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టిఆర్ జిల్లాల్లో ఒకటి రెండు ప్రాతాలు, పశ్చిమ ప్రకాశం, తిరుపతి నగరానికి పశ్చిమవైపున మంచి అవకాశాలున ్నట్లు నమూనాలు సూచిస్తున్నాయి.




## కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడడం దారుణం

**- జగన్మోహన్రెడ్డి ఎంత మంచివాడో..అంత మొండివాడు**
**- మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం,మే 18,ప్రభాతవార్త:**
ప్రస్తుత రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడడం చాలా దారుణమని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం నియోజక వర్గకేంద్రమైన మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం అమలవుతున్నదని అందులో భాగంగా లిక్కర్స్కాం జరిగిందంటూవిచారణ పేరుతో ఐఎఎస్ అధికారి ధునుంజయరెడ్డి, అప్పటి ఓఎస్డి కృష్ణమోహన్రెడ్డి ని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 43 వేల బెల్టుషాపులు తీసివేయడం, 4380 పర్మిట్రూంలు రద్దుచేయడం జరిగిందన్నారు. టిడిపి హయాంలో రూ. 25,000 కోట్ల లిక్కర్స్కాం జరిగిందని సిఐడి అధికారులు తేల్చినట్లు తెలిపారు. సూపర్సిక్స్ పథకాలు అమలు చేయలేక వైసిపి నేతలు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. జగన్మోహన్రెడ్డి ఎంత మంచివాడో అంత మొండివాడనా ్నరు. వైసిపి అధికారం చేపట్టిన వెంటనే బదులు తీర్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, సర్పంచ్ భీమయ్య, జనార్దన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం పర్యవేక్షకునిపై సస్పేన్షన్ వేటు...!

**శ్రీశైలం ప్రాజెక్టు,మే18,ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో పర్యవేక్షకుడిగా విధులను నిర్వహిస్తున్న అయ్యన్నను శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు ఆదివారంనాడు సస్పేన్షన్ వేటు వేశారు. ఈక్రమంలోనే అదనంగా పర్యవేక్షకులు శ్రీశైలదేవ స్థానం చీఫ్సెకూ ్యర్యూటి అధికారిగా కూడా విధులను నిర్వర్తించడం జరుగుతుంది. ఈ నేఫధ్యంలోనే శ్రీశైలక్షే త్రంలోనికి గత కొద్దిరోజుల క్రిందట అన్యమతస్తులు రావడం జరిగిందని అ విషయంపై చీఫ్ సేక్యూర్యూటి అధికారి తెలుసుకోని వారిని పంపడం జరిగిందని తెలిసింది. ఈ విషయంపై స్థానికులు జరిగిన విషయంపై దేవస్థానం ఈఓకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిసింది. ఈక్రమంలోనే వారి యొక్క వివరాలను తెలుసుకోకుండా వారిని పంపివేసి క్షేత్ర ఉన్నాతాధికారికి తెలపడంలో అలస్యం కావడంతో క్రమశిక్షణ చర్యల క్రింద ఈఓ చర్యలకు ఉపక్రమించినట్లు తెలిసింది. ఈ సస్పేన్షన్ వేటుపై స్థానిక దేవస్థానం సిబ్బందిలో చర్చనీయాంశంగా మారింది.

## నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, మే 18, ప్రభాతవార్తః**
నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నివిభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా సమస్యలుంటే లిఖీతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్ధేశిత గడువులోపు పరిష్కారం లభిసు ్తందని సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు హెచ్టిటిపిఎస్ //మీకోసం.ఏపీజిఓవి.ఇన్ నందు చూడవచ్చ న్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నం : జిల్లా కలెక్టరు



**నంద్యాల, మే 18, ప్రభాతవార్త ప్రతినిధి**
భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇది ఒక నిదర్శనమని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అనా ్నరు. ఆదివారం నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్యార్డు నుంచి గాంధీచౌక్ వరకు నిర్వహించిన భారీ తిరంగా ర్యాలీలో జిల్లా కలెక్టరు జి.రాజకుమారితో పాటు నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డిశబరి, తదితరులు పాల్గొనా ్నరు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే దేశంలోని మనమంతా ఆనందంగా జీవిస్తున్నామ న్నారు. పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదు లను అణచివేయడానికి, మన కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా త్రివిధ దళాలసైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో నిరంతరం నిమగ్నమైన సైనికులకు అందరు సంఘీభావం తెలపాలన్నారు. తిరంగా యాత్ర ర్యాలీలో స్వచ్ఛందంగా భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి కలెక్టరు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు. నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి మాట్లాడుతూ మన దేశం ధర్మాని ్న నమ్ముకుందన్నారు. ఆపరేషన్ సింధూర్తో పాకిస్తాన్కు, ఇతర మన శత్రుదేశాలకు భారత సత్తా ఏమిటో స్పష్టమైందన్నారు. మన మహిళల సింధూరం తుడిచిన తీవ్రవాదులకు సైనికులు గట్టిగా బుద్దిచెప్పారన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వెతికి వెంటబడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందని బైరెడ్డిశబరి అన్నారు. ర్యాలీలో భారతమాతాకు జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ



నినాదాలు చేశారు. అలాగే మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీలో పాల్గొన్న మాజీ సైనికులకు ఎంపి డా. బైరెడ్డిశబరి, జిల్లా కలెక్టరు జి. రాజకుమారి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. యుద్దంలో అశువులు బాసిన అమర జవాన్ మురళినాయక్కు, పహల్గాం మృతులకు వారు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఏరాసుప్రతాపరెడ్డి, రాష్ట్రముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, యువనేత ఎన్ఎండి. ఫిరోజ్, రామక్రిష్ణ విద్యాసంస్థల అధినేత డా. రామక్రిష్ణారెడ్డి, దూదేకులసంఘం రాష్ట్రనాయకులు డా. బాబన్, సెంట్రల్ సివిల్ సప్లయిస్ కమిటీ డైరెక్టర్ నరహరివిశ్వనాథరెడ్డి, మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు, బార్అసోసియేషన్, నంద్యాల వైద్యులసంఘం, పలు విద్యాసంస్థల అధినేతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యార్థి. మహిళా, స్వచ్ఛంధ సంఘాల ప్రతినిధులు, ఎన్సిసి విద్యార్థులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు నాయకత్వం ప్రజలకు.. గొప్ప అదృష్టం

**- రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 33 వార్డుల్లో విజయం సాధించాలి : రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, మే 18, ప్రభాతవార్తః**
చంద్రబాబు నాయుడు లాంటి గొప్ప నాయకుడు సిఎంగా ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ ్యం, ఫుడ్ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలో ఆయన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్ర మానికి ముందు పార్టీ వ్యవస్థాపకులు దివంగత నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అపరేష్ సిధూర్లో ప్రాణాలర్పించిన జవానులకు సంతాపం తెలిపారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర ్తలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ వల్ల భవిష్యత్తులో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందబోతు న్నట్లు పేర్కొన్నారు. సి క్యాంపు రైతు బజార్ అభివృద్ధికి రూ. 6 కోట్ల నిధులు కేటాయిం చినట్లు తెలిపారు. ఇక్కడే కాకుండా రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లోని రైతు బజార్లను అభివృద్ధి చేయాలని అధికారులకు అదేశాలిచ్చారు. ఇటీవల జరిగిన ఎస్ ఐ పి బి సమావేశంలో కూడ వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారన్నారు. ఇక కర్నూలులో బీసీ భవన్ నిర్మాణానికి తన తరుపున కోటి రూపాయలు అందిస్తానని ప్రకటించారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులను ఒక్కొక్కటికి సరిచేస్తు ఎన్టీయే ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీచేసు కునే వారు ఇప్పటి నుంచి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవాలని మంత్రి చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 33 వార్డుల్లో విజయం సాధించాల న్నారు. కూటమి ప్రభుత్వం దశాబ్దాల పాటు అధికారంలో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ కార్పొ రేషన్ డైరెక్టర్లు, ముంతాజ్ కొంకతి లక్ష్మీనారా యణ, సంజీవలక్ష్మి, జేమ్స్, రవికుమార్ కార్పొ రేటర్లు పరమేష్, జాకీయా అక్సా రీ, సుజాత, నీలోఫర్, విజయకుమారి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్, లీగల్సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాశెట్టి శ్రీనివాసులు, తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షులు అబ్బాస్, కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న లారీ డ్రైవర్ మృతి

**బనగానపల్లె, మే 18,ప్రభాతవార్తః**
మండలంలోని పలుకూరు అడ్డరోడ్డులో ఆదివారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. బనగానపల్లె వైపు లోడ్తో వెళ్తున్న లారీ అదుపుతప్పి చెట్టును ఢీకొనడం జరిగింది. ఈప్రమాదంలో డ్రైవర్ మృతిచెందగా క్లీనర్కు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రుని మెరుగైన వైద్యం కోసం కర్నూలు జిల్లా అసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ఏరియా అసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.




## రెండు రోజులు భారీ వర్షాలు

**: అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, మే 18, ప్రభాతవార్త :**
వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాగల రెండు రోజుల్లో జిల్లాలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, తదనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఉరుములతో కూడిన వర్షం కురిసే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద, బహిరంగ ప్రదేశాలలో ఉండకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసేవారు, రైతులు, పశువుల కాప రులు, గొర్రెలు కాపరులు సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని కలెక్టర్ సూచిం చారు. 18, 19 తేదీల్లో భారీ వర్షాల సూచన నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏదైనా అవసరం ఉన్నా, సమాచారం అందచేయాలన్నా కంట్రోల్ రూమ్ నెంబర్ 08518277305 కు ఫోన్ చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# లద్దగిరిలో.. రైతు ఆత్మహత్య





**కోడుమూరు,మే 18, ప్రభాతవార్త :**
కోడుమూరు మండలం లద్దగిరి గ్రామంలో బోయ చింత చిగురు రంగన్న (38) అనే రైతు అప్పుల బాదలను తాళల్లేక పురుగు మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చిగురు రంగన్నకు గ్రామంలో ఒక ఎకరా పొలం ఉండగా దీనికి తోడు మరో ఐదు ఎకరాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేసుకుంటూ వస్తున్నాడు. అయితే గత ఐదేళ్ల పాటు సాగు చేసిన పంటల నుంచి ఆశించిన దిగుబడులు రాక ఏటా తీవ్ర నష్టాలకు గురవుతున్నాడు. ఈ ఏడు కాక పోయినా వచ్చేడైనా ఆశించిన పంటలను సాధించాలనే నమ్మకంతో ఏటా పంటల సాగుకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నాడు. ఇలా పంటల కోసం తెచ్చిన అప్పులు నేడు దాదాపు 13 లక్షల రూపాయల దాకా అయ్యాయి. ఈ ఏడాదైనా సాగు చేసిన పంటల ద్వారా వచ్చే దిగుబడులతో అప్పులను కాస్తంతైన తీర్చుకుందామని అనుకున్న రంగన్నకు గ్రామంలో అప్పులు ఇచ్చిన వారంతా ప్రతి రోజు వేదింపులపకు గురి చేస్తున్నారు. ఈ వేదింపులకు తాళ్లలేక తీవ్ర మనస్థాపం చెంది శనివారం సాయంత్రం గ్రామ శివారులో వున్న పొలం దగ్గరకు పురుగుల మందు తీసుకొని వెళ్లి అక్కడ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ సంఘటనను చూసిన ఆ మార్గం నుంచి వెళ్లే వారు దీనిని గమనించి వెంకటనే చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే ఆదివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిగురు రంగన్న మృతి చెందినెట్లు డాక్టర్లు దృవీకరించారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులు వెంటనే మృతిని దగ్గరకు వెళ్లి పరిస్థితిని సమీక్షించి ఆ తరువాత కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. మృతిని భార్య చిగురు సుజాత, ముగ్గురు ఆడ పిల్లలు,ఒక కుమారుడులు ఉన్నారు. నిన్నే నమ్ముకున్నాను ఇక నాకెనవ్వరు దిక్కని భార్య సుజాత కన్నీటి పర్యంతమైయింది. వారి అర్యరోదనలను చూసి స్థానికులకు కూడా కంటతడిపి పెట్టించాయి. వారి ఏడుపులను చూసిన వారి హృదయాలను కల్చివేశాయి. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ఆ కుటుంబంలో రంగన్న మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కులేకుండా పోయింది. వ్యవసాయంను నమ్ముకుని జీవనం సాగించే ఆ రైతుకు పంటల నుంచి దిగుబడులు రాక అప్పుల పాలు కావడంతోనే ఆ రైతు ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితులు ఏర్పడ్డాయని స్థానికులు తెలిపారు. పొలంను నమ్ముకొని జీవనం సాగించే ఆ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో సమస్యలు పరిష్కరిస్తాం

-మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్


-14,15వ వార్డుల్లో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్



**వెల్దుర్తి,మే18,ప్రభాతవార్త :**
పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో వెల్దుర్తి పట్టణంలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని 14,15వ వార్డులలో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తమకు డ్రైనేజి,త్రాగునీటి సమస్య పరిష్కరించాలని వారు కోరారు.ప్రజల సమస్యలపై మాజీ ఎంపిపి స్పందిస్తూ 15వ వార్డులో 2 సింటెక్స్ ట్యాంక్‌లు ఏర్పాటుచేయిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా 14వ వార్డులో మరమ్మత్తుకు నోచుకొని బోరును బాగు చేయించి మోటర్ వేయించి ట్యాంక్‌ను ఏర్పాటుచేస్తామన్నారు.వాటర్‌మెన్‌లను పిలిపించి కొన్ని వార్డులలో త్రాగునీరు సరిగా వదలడం లేదని ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు.ఇందుకు వాటర్‌మెన్‌లు మాట్లాడుతూ పైపులైన్ మరమ్మత్తులు ఉన్నాయని,విద్యుత్ కోతలతో,గాలి వాన వచ్చినప్పుడు ఫీజులు సైతం నిలబడడం లేదని చెప్పారు. వార్డులోని ప్రజలకు సకాలంలో త్రాగునీరు అందరి కొళాయిలకు వచ్చేలా చూడాలని మాజీ ఎంపిపి వారితో అన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికారప్రతినిధి వీరభద్రుడు, నాయకంటి గిడ్డయ్య,హరి,దాదిపోగురాజేష్,బజారు,బ్రహ్మం,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్థుడిపై పోలీసులకు ఫిర్యాదు

-అడ్డదారిలో అక్రమ రవాణా ఫేక్ బిల్లులతో వరి బస్తాలు తరలింపు





**అవుకు, మే 18, ప్రభాతవార్త:** అవుకు పట్టణానికి చెందిన ఓ వ్యాపారస్థుడు బనగానపల్లె నియోజకవర్గంలో వడ్లు లోడ్ చేసుకొని లారీలో హైదరాబాద్, చెన్నై సమీప ప్రాంతాలకు తీసుకెళ్తుంటారు. అయితే లారీ వడ్ల లోడ్ చేసుకొని 25 టన్నులు దాటితే రూ.14 వేలు మార్కెట్‌యార్డుకు సెస్ బిల్లు కట్టాల్సి ఉంది. అడ్డదారిలో అక్రమంగా సంపాదించాలని అతి ఆశతో గుట్టుచప్పుడు కాకుండా కడప జిల్లా కమలాపురం మార్కెట్‌యార్డు పేరుమీద దొంగబిల్లులు పుట్టించి దొంగసీలుతో వ్యాపారం కొనసాగిస్తున్నారు. బేతంచెర్లలో వడ్ల వ్యాపారులకుసంబంధించిన లారీ రాత్రి 12 గంటల సమయంలో వడ్లలారీని తనిఖీచేయగా కడప జిల్లా కమాలపురం మార్కెట్‌యార్డు నుంచి బిల్లు ఉండడంతో డ్రైవర్‌ను ఎక్కడి నుంచి వస్తుంది ఎక్కడ లోడ్ అయిందని అడగ్గా అవుకు మండలం నుంచి లోడ్‌చేసుకొని హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నట్లు డ్రైవర్ సమాధానం ఇచ్చాడు. అనుమానం వచ్చిన అక్కడి సెక్యూరిటి గార్డు ఆ లారీని ఫోటో తీసుకొని బనగానపల్లె మార్కెట్‌యార్డు అధికారులకు సమాచారం అందించారు. ఆ బిల్లులను పరిశీలించగా ఫేక్ బిల్లు అని తేలడంతో మార్కెట్‌యార్డు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చి అవుకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. మార్కెట్‌యార్డు జిల్లా అధికారుల ఫిర్యాదు మేరకు వ్యాపారస్థుడు అనే నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం



**చాగలమర్రి, మే 18, ప్రభాతవార్త**
చాగలమర్రి పట్టణ సమీపంలో ఉన్న హజరత్‌కట్టమీది దస్తగిరిస్వామి ఉరుసు మహోత్సవం సందర్భంగా నిర్వహించిన వృషభరాజముల బండలాగుడు పోటీల్లో విజతేలకు జిగ్గిగారికొలిమిమాబుషరీఫ్ నగదును అందజేశారు ఈ సందర్భంగా దర్గాకమిటీ సభ్యులు మౌలాలిఅనీఫ్‌లు మాట్లాడుతూ ఈ పోటీల్లో 13జతల వృషభరాజములు పాల్గొనగా



మొదటిబహుమతి రూ.40వేలు కొలిమిషరీఫ్, రెండవబహుమతి రూ.30వేలు టిడిపి మండల కార్యదర్శి ముల్లాఅలాంసాప్‌గారిఅనీఫ్, మూడవబహుమతి రూ.25వేలలో రూ.15వేలు నగళ్లపాటిచిన్నరాముడు, మరో రూ.10వేలు గాడిదాదాపీర్, నాలుగవ బహుమతి కొలిమిహుసేన్‌వలి, ఎంపిటిసి ఇంచార్జి టిడిపి కొలిమిహుస్సేన్‌బాష, ఐదవబహుమతి రూ.15వేలు జమ్మలమడుడు విశ్రాంత ఉపాధ్యాయులు హుస్సేన్, ఆరవబహుమతి రూ.10వేలు అలాంసాగారిరఫీ, ఏడవ బహుమతి నసిరుద్దిన్‌గారి ఇమాంహుసేన్, ఎనిమిదవ బహుమతి ప్లైవుడ్ దాదాపీర్, తొమ్మిదవ బహుమతి రూ.5వేలు నాజరుద్దీన్‌గారి మహుబ్‌బాస, 10, 11బహుమతులు రూ.4వేలు, 2వేలు వీరమ్మగారి రహంతుల్లా, చెంబుల మహబుబ్‌బాషలు అందించారని వారు వివరించారు.

## రాష్ట్ర ఏపీ ఎన్‌జీవో ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం



**దేవనకొండ, మే18, ప్రభాతవార్త;** రాష్ట్ర ఏపీ ఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్‌ను పత్తికొండ తాలూకా ఏపీ ఎన్‌జీవో సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులు వారి కుమార్తె పెళ్లికి కోయిలకుంట్లకు వచ్చిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్‌ను ఆహ్వానం పలుకుతూ పత్తికొండ ఏపీ ఎన్‌జీవో సంఘం నాయకులు సన్మానించారు. మొట్టమొదటిసారిగా కర్నూలుకు వచ్చారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ దస్తగిరిరెడ్డి, జల్లా అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీవో సంఘం నాయకులు సాయిబాబా, రవికుమార్, వెంకటరమణ, మోహన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీల గందరగోళం.. సర్దుబాటుపై నిరసన గళం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** టీచర్ పోస్టును కేటాయిస్తారు.. బేసిక్ ప్రైమరీ స్కూల్‌ల్లో 20 మంది విద్యార్థులకు ఒక టీచర్, 21-60 మంది విద్యార్థులకు రెండో టీచర్‌ను కేటాయిస్తారు.. మోడల్ ప్రైమరీ స్కూల్లో 59 మంది విద్యార్థుల వరకు ఒక హెచ్‌ఎం, మూడు ఎస్‌జీటీలను ఏర్పాటు చేస్తారు.. అలాగే 60-150 మంది విద్యార్థులు ఉంటే ఒక హెచ్‌ఎం, నలుగురు ఎస్‌జీటీలను కేటాయిస్తారు.. ఆ తరువాత ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఎస్జీటీ పోస్టును కేటాయిస్తారు.ప్రాథమికోన్నత పాఠశాలలో 1-5 తరగతుల వరకు బేసిక్ లేదా మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రకారం టీచర్లను కేటాయిస్తారు..ఇక 6-8 తరగతిలో 10 మంది విద్యార్థులకు ఒక స్కూల్ అసిస్టెంట్, 31-140 మందికి నలుగురు స్కూల్ అసిసెంట్ పోస్టులు, 141-175 మంది విద్యార్థులుంటే 5గురు స్కూల్ అసిస్టెంట్‌ను నియమిస్తారు.. ఉన్నత పాఠశాలలో 1-5 తరగతుల విద్యార్థుల సంఖ్య 60లోపు ఉంటే పదిమంది విద్యార్థులకు రెండు, 11-30 వరకు మూడు, 31-59 వరకు ఒక హెచ్‌ఎం. మూడు ఎస్జీటీ పోస్టులు కేటాయిస్తారు.. ఒకవేళ 60 దాటితే బేసిక్ లేదా మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రకారం టీచర్లను కేటాయిస్తారు..ఉన్నత పాఠశాలలో 75 లేదా అంతకంటే తక్కువ మంది విద్యార్థులు ఉంటే హెచ్‌ఎం. పీఈటీ పోస్టు ఉండదు.. సీనియర్
స్కూల్ అసిస్టెంట్ హెచ్‌ఎం విధులు నిర్వహిస్తారు.. 75 మంది దాటితే ఆ స్కూల్‌కు హెచ్‌ఎం, పీఈటీ పోస్టు ఇస్తారు.. విద్యార్థుల సంఖ్య 400 దాటితే రెండో పీఈటీ, 751 దాటితే మూడో పీఈటీని నియమించేలా మార్గదర్శకాలను విడుదల చేసారు..ఉపాధ్యాయ సంఘాల ప్రమేయం లేకుండానే

**ప్రభుత్వ నిర్ణయం:** గత వైకాపా ప్రభుత్వ హయాంలో 117 జీవోతో ప్రైమరీ పాఠశాలలోని 3, 4, 5 తరగతులకు మాత్రమే నష్టం వాటిల్లేది.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకున్న 9 రకాల పాఠశాలల నిర్ణయం పోస్టుల విభజనతో అనేక జిల్లాల్లో మిగులు ఉపాధ్యాయులు పెరిగే అవకాశం ఉన్నట్లు ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి..దీంతో అనేక పాఠశాలలు మూతపడే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు..విద్యార్థులు సంఖ్య అధికంగా ఉన్న చోటపలు ఇబ్బందులు పడే అవకాశాలు కనిపిస్తాయని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి.. ఇలాంటి సంఘటనలు సందర్భాలను పునర్వ్యవస్థీకరణ విషయంలో ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు పాటించలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ప్రభుత్వం రూపొందించిన బదిలీల మార్గదర్శకాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, 9 రకాల పాఠశాలల వలన ఉపాధ్యాయులు నష్టపోతున్నారని ఉపాధ్యాయ సంఘాలు గత వారం రోజులుగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నారు.. గతంలో 56 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేవారని, ప్రస్తుతం కార్పొరేట్ స్థాయి పోటీతత్వం వల్ల ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నిబంధనలు మార్పు చేయాలని కోరుతున్నారు.. అదే విధంగా అన్ని పాఠశాలల్లో తెలుగు మీడియంలో ప్రవేశ పెట్టడం వలన ఉపాధ్యాయుల మిగులు సర్దుబాటు చేయడానికి వెసులుబాటు కలుగుతుందని సూచిస్తున్నారు..ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రస్తుతం ఒక్కొక్క జిల్లాలో గణితం, ఇంగ్లీషు తదితర ఉపాధ్యాయులు వందలాది మందికి పైగా మిగులు ఉన్నట్లు అర్థమవుతుంది.. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి నూతన మార్గదర్శకాలతో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి..

## జాలిలేని మేస్త్రీ

-కుక్క కరిచి సెలవు అడిగితే చీవాట్లు! -పారిశుధ్య సిబ్బందిపై అంతచిన్న చూపా

-చర్చినీయంశంగా మారిన మేస్త్రీ తీరు

**నంద్యాల, మే 18, ప్రభాతవార్త ప్రతినిధి**
కరోనా సమయంలో పారిశుద్ధ్యసిబ్బందిని దేశ ప్రధాని సైతం సన్మానించి అభినందించారంటే వారిసేవలు ఏపాటివో స్పష్టమవుతుంది. దుర్గంధభరిత వాతావరణం ఉంటే ముక్కుమూసుకువెళతారు. అలాంటివి అన్ని భరించి సమాజానికి సేవలందిస్తున్న పారిశుద్ధ్యసిబ్బందికి ఏమిజరిగినా మేమున్నామని అధికారులు, సిబ్బంది అండగా నిలవాలి. అయితే నంద్యాలలో ఇందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. పారిశుద్ధ్యసిబ్బంది ఒకరు విధులు నిర్వహిస్తూ కుక్క కరవడంతో తీవ్రంగా గాయపడి ప్రాథమిక చికిత్స అనంతరం అధికారి వద్దకు వచ్చి అయ్యా నాలుగురోజులు సెలవు అడిగితే కుక్క కరిస్తే సెలవా అంటూ చులకనగా మాట్లాడారు. ఒకరోజు సెలవు ఇస్తాను మేస్త్రీకి చెప్పకుండ ఎందుకు వచ్చావు అంటూ దర్పణం చూపారు. తర్వాత మేస్త్రీ పారిశుద్ధ్యకార్మికుడిని తనదైనశైలిలో నోటికి ఏది వస్తే అది మాట్లాడారు. అధికారుల మస్టర్ విషయం తెలిసినా మున్సిపాల్టీలోని అంశాలు బయటకు వెళతాయని పారిశుద్ధ్యసిబ్బంది అసలు విషయం చెప్పారు.క్రిందిస్థాయి సిబ్బంది పట్ల ఎంతో ప్రేమానురాగాలతో వ్యవహరించాల్సిన అధికారులు పారిశుద్ధ్య సిబ్బంది విషయంలో నిబంధనలు పాటిస్తున్నారా అన్నది ప్రశ్న, మురుగు తొలగించే సమయంలో గ్లౌజ్‌లు, మాస్కులు ఇస్తున్నారా? అన్నది స్పష్టం చేయాలి. ఉద్యోగం ఖచ్చితంగా చేయాలని చెప్పినప్పుడు ఇవికూడ నిఖచ్చిగా సదరు హుకుం జారిచేసిన వారికి తెలియదా అన్నది ఆత్మ విమర్శ చేసుకోవాలి. అనారోగ్యానికి గురైతే ఇబ్బంది తమది కాదు కదా అనే ధోరణి అధికారుల్లో వ్యక్తమవుతుంది. ఇద్దరు మృతిచెందితే పట్టించుకునే వారు లేరు కుక్క కరిస్తే కనికరిస్తారని సిబ్బంది అనుకోవడం పొరపాటే. మున్సిపాల్టీ అంతా రహస్యమనుకుంటే సిడిఎంఎ, ఆర్‌జెడి సమావేశం సైతం మీడియా లేకుండ గోప్యంగా నిర్వహించడం గమనార్హం.


## శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రబాతవార్త**
లోక కల్యాణం కోసం షష్టిని పురస్కరించుకోని దేవస్థానం ఆదివారంనాడు ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమార స్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికాన క్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశత్ర అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా) నిర్వహించ బడుతు న్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు,దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపో తాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని,జనులకు ఆయురారోగ్యాలు కలగాలని,వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని,జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో,పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## నంద్యాలలో అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం

- హెచ్‌ఐవీతో జీవిస్తున్న వారిని ఆదరించండి




**నంద్యాల టెక్కె, 18 మే, ప్రభాతవార్త:** హెచ్‌ఐవీతో మృతిచెందిన కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు నంద్యాల జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినంను నిర్వహించారు. జిల్లా వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి సర్వజన ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో హెచ్‌ఐవీతో మృతిచెందిన వారికి సంఘీభావంగా క్షయ నియంత్రణ కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి కొవ్వొత్తులతో ఎయిడ్స్ బాధితులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ 1983 నుండి ప్రతి ఏడాది మేనెల 3వ ఆదివారం కొవ్వొత్తులతో స్మారక దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఎన్‌ఎంఓ డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ హెచ్‌ఐవీతో బాధితుల కోసం, మృతిచెందిన వారి కోసం అలాగే వారి పట్ల వివక్షను రూపుమాపేందుకు ఈ కార్యక్రమంను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. హెచ్‌ఐవీ నియంత్రణలో ప్రతి ఒక్కరు పాలు పంచుకునేలా జాగృతం చేసేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారం దినంన ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఆర్‌టీ నోడల్ అధికారి డాక్టర్ రమేష్, ఎన్‌సీడీ ఆఫీసర్ డాక్టర్ కాంతారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నౌసిన్, జె.దేవి శంకర్, డాక్టర్ జుబేరా, ఆశావర్కర్లు, ఎన్‌హెచ్ఓ ఎల్‌డబ్ల్యూఎస్‌తో పాటు వీఎంఎం సంస్థ ప్రాజెక్టు మేనేజరు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవోపా అధ్యక్షుడిగా వంకదారు శ్రీనాథ్‌గుప్తా ప్రమాణ స్వీకారం...

-అవోపా సేవలను పేద ప్రజలందరికీ అందేలా కృషి చేస్తా

- అవోపా నూతన పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా

- తనకు అవకాశం కల్పించిన అవోపా పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన పట్టణాధ్యక్షుడు




**ఆదోనిలీగల్, మే18, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆర్యవైశ్య అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) నూతన పట్టణాధ్యక్షుడిగా వంకదారు శ్రీనాథ్‌గుప్తా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు పట్టణంలోని మెట్రో ఫంక్షన్‌హాలులో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ అవోపా సెక్రటరీ సుబ్బారావు, కన్వీనర్‌లు ప్రతాప్ శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో పట్టణ అవోపా అధ్యక్షులుగా ఎన్నికైన వంకదారు శ్రీనాథ్‌గుప్తా, మహిళా అధ్యక్షురాలిగా వంకదారు మమతాశ్రీలతో ప్రమాణం చేయించారు. అదేవిధంగా కార్యదర్శిగా రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లతో పాటు మరో 15 మందిని కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే మహిళ విభాగంలో 13 మంది కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణం చేయించారు. రెండు సంవత్సరాల నుంచి 25కు పైగా ఉచిత మెడికల్ క్యాంపులు, 12 విడతలుగా స్వర్ణామృత ప్రసాన మందు పంపిణీ, చలివేంద్రాలు, పిల్లల సమ్మర్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో మరొకసారి వారిని ఎన్నుకున్నట్లు చెప్పారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన అవోపా పెద్దలకు నూతన పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా ధన్యవాదాలు తెలియజేశారు. అవోపా సేవలను పేద ప్రజలందరికీ అందేలా తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఏపీజీఈఏ

**నంద్యాల టెక్కె, 18 మే, ప్రభాతవార్త:** ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ నాయకత్వంలో ఏపీ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల స ంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రప్ప పేర్కొన్నారు. జూన్ 5వ తేదీన నిర్వహించే ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయాలని కోరుతూ ఏపీజీఈఏ కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో నాగేంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ నాయకత్వంలోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులకు గురి చేసినా ఉద్యోగుల కోసం ఉద్యోగు సమస్యలపై పోరాడిన నాయకుడు సూర్యనారాయణ అన్నారు. కౌన్సిల్ జూన్ 5న విజయవాడలో జరిగే సమావేశానికి ముఖ్యఅతిథులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ కార్యదర్శి విజయానంద్‌తో పాటు ఇతర నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొంటారన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశ జయప్రదానికి నంద్యాల జిల్లా నుండి పెద్దఎత్తున అన్ని శాఖల ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జిల్లా సహ అధ్యక్షులు శ్రీహరి, కోశాధికారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సునీల్‌కుమార్, జగదీశ్వరప్ప, విజయలక్ష్మి, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# మే 21న డీఈవో కార్యాలయం ముట్టడి

## పాఠశాలల క్రమబద్ధీకరణ ఉత్తరులపై ఆందోళన ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక..



**కర్నూలు, మే 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పాఠశాలల పునర్విజన , క్రమబద్ధీకరణకు సంబంధించి ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్ మేరకు డిఇఓ కార్యాలయాలను ముట్టడించనున్నారు. చేయుటకు ప్రభుత్వం 19,20 మరియు 21ఉత్తర్వులను విడుదల చేసిందని ఈ ఉత్తర్వులు కొత్త ప్రయోగాలుగా, అసంబద్ధంగా ఉన్నాయని ఈ అసంబద్ధాలని తొలగించాలని ప్రభుత్వానికి నోటీసులు అందజేయడం జరిగిందని ఆ మేరకు మే 21 న ఉమ్మడి జిల్లా కేంద్రంలో, 23న అమరావతి లోని విద్యా భవన్ ముట్టడి కార్యక్రమాలను ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పక్షాన చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నెల 21 ఉమ్మడి కర్నూల్ జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్నూల్ డీఈవీ కార్యాలయం ని ముట్టడి ని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐక్య వేదిక నాయకులు కోరారు.స్థానిక శీగిగే భవన్ నందు జరిగిన సన్నాహక సమావేశంలో ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బివి 117 పూర్తిగా రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలో వచ్చాక బడులను విచిన్నం చేసి 9 రకాల పాఠశాలల తో ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు కార్యక్రమంలో అన్ని సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన హేతుబద్ధీకరణ, పునర్విభజన జీవోలు 19, 20, 21 లలో అసంబద్ధ విధానాలు ఉన్నాయి. ప్రధానంగా తెలుగు మీడియం , మైనర్ మీడియం లను పూర్తిగా విస్మరించడం, సబ్జెక్ట్ టీచర్లను ప్రాథమిక పాఠశాలలకు పంపడం, కొత్త ఉన్నత పాఠశాలలకు హెడ్మాస్టర్,వ్యాయమోపాధ్యాయులను కేటాయించక పోవడం , ఫౌండేషన్ స్కూల్ లలో 1:30 రేషియో అమలు చేయడం , నిర్దిష్టమైన పూర్వ ప్రాథమిక విద్యా రూపకల్పన లేకపోవడం తదితర అసంబద్ధ విధానాలతో గందరగోళంగా ఉన్నాయని, ఈ విధానాలపై అన్ని ఉపాధ్యాయ సంఘాలు మొదటి నుండి వ్యతిరేకిస్తూ వస్తున్నట్లు తెల్పారు. ఈ అసంబద్ధ విధానాలను ప్రభుత్వం తొలగించాలని రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఏర్పడిందని, మే 21 న ఉమ్మడి జిల్లా కేంద్రం, మే 23న రాష్ట్రంలో ఆందోళనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు . ఈ సమావేశం లో ఆప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు , అపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ , పి ఆర్ టి యు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కరుణానిధి మూర్తి భాగస్వామ్య సంఘాల నాయకులు యు టి ఎఫ్ పక్షాన రవి కుమార్ ,నవీన్ పాటి, ఎస్ టి యు పక్షాన గోకారి ,జనార్దన్, ఏపీటీఎఫ్ 1938 పక్షాన ఇస్మాయిల్, మరియానందం , ఏపీటీఎఫ్ 257 పక్షాన రంగన్న , పి ఆర్ టి యు పక్షాన ధనుంజయ, రవి ప్రకాష్, క్రిష్టా రెడ్డి ఏపీ యుఎస్ పక్షాన నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఏ పి టి ఏ మధుసూదన్ రెడ్డి, సేవా లాల్ నాయక్, హెచ్ఎంఏ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జయహో జవాన్. భారత సైనికులకు సంఘీభావంగా భారీ ర్యాలీ.



**ఆదోని మే 18 ప్రభాతవార్త :** భారత సైనికులకు సంఘీభావం గా ఆపరేషన్ సింధూర్ విజయవంతం కవడంతోఆదోని పట్టణంలో మున్సిపల్ గ్రౌండ్ నుంచి శ్రీనివాస్ భవన్ మీదుగా బీమాస్ కూడలి వరకు భారీ ఎత్తున ర్యాలీ.. జాతీయ జెండాలు పట్టుకుని జయహో జవాన్ వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు వైసిపి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి మరియు జనసేన ఇన్చార్జి మల్లప్ప మరియు పార్టీలకు అతీతంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్లో హిందువులపై ఉగ్రవాదులు దాడి చేసి 25 మందిని చంపడం జరిగింది అందులో హిందూ ముస్లింలను ఏర్పాటుకు విభజించి హిందువా కాదని అడిగి చంపడం ఎంత దుర్మార్గమని అన్నారు మన దేశంలో కూడా పాకిస్తాన్ ఉగ్రవాదులకు సమాచారం అందించే వ్యక్తులు ఉన్నారని ఎవరైనా అనుమానంగా కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని దేశంలోనే కాదు మన ఆదోని నియోజకవర్గం కూడా ఉండవచ్చని...? కొత్తగా కనపడుస్తే అనుమానం వస్తే ఎవరి పని అయినా కూడా పోలీసులకు సమాచారం ఇవాళ అన్నారు ఈ ర్యాలీలో కురువ కార్పొరేషన్ చైర్మన్ మానవి దేవేంద్రప్ప తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు భూపాల్ చౌదరి టిడిపి మాజీ ఇంచార్జ్ ఆదిగుడిసి కృష్ణమ్మ. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి. బిజెపి నాయకులు విట్టా రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ యాదవ్ దేవి శెట్టి తెలుగుదేశం యువ నాయకులు మారుతి నాయుడు సిద్ధార్థ నాయుడు. వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, మే18, ప్రభాతవార్త**
లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం


**-టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్**



**నంద్యాల, మే 18, ప్రభాతవార్త ప్రతినిధి :** శరీరంలోని అన్నిభాగాల కంటె కళ్లు ప్రధానమైనవని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధనా కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్ అన్నారు. గోస్పాడు మండలం ఎం.క్రిష్ణాపురం గ్రామంలో మీనాక్షి రెటీనా అండ్ కంప్లీట్ ఐకేర్ వారు రాష్ట్రమంత్రి ఎన్ఎండి. ఫరూక్ పర్యవేక్షణలో తెలుగుదేశం పార్టీ నాయకులు దండేరవీంద్రనాథరెడ్డి, దండె రంగశంకర్రెడ్డిలు ఆదివారం ఏర్పాటుచేసిన ఉచిత మెగా కంటివైద్యశిబిరాన్ని ఎన్. ఎండి. ఫిరోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి. ఫిరోజ్ మాట్లాడుతూ వైద్యశిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అవకాశమున్నవారు ఇలాంటి గొప్ప కార్యక్రమ నిర్వహించాలని సూచించారు. వయసుతో సంబంధం లేకుండ కంటిసమస్యలతో బాధపడుతున్న వారు వైద్యులను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. 45సంవత్సరాలు పైబడిన వారికి కంటిచూపు బాగుండాలన్నారు. కంటిసమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారికి మీనాక్షి రెటినా అండ్ కంప్లీట్ ఐకేర్ సెంటర్లో శస్త్రచికిత్సను నిర్వహిస్తారన్నారు. వైద్యశిబిరం నిర్వహణకు ముందుకు వచ్చిన వారిని ఫిరోజ్ అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎం.కృష్ణాపురం గ్రామంలో 60మందికి డా. బివి. క్రాంతి కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులశీశ్వరరెడ్డి, గోస్పాడు హుస్సేన్, డా. బివి. క్రాంతి, కసిరెడ్డిహేమసుందరరెడ్డి, ఎరువ ఓంకార్రెడ్డి, గుండంకాంతారెడ్డి, కసిరెడ్డి శంకరరెడ్డి, ఎరువప్రభాకరరెడ్డి, ఎస్. నాగేశ్వరరెడ్డి, ముల్లాబాష, వె ంకటనారాయరెడ్డి, నాగమద్దిలేటి, నట్లమద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం వికాసానికి ద్వారాలు లాంటివి గ్రంథాలయాలు

**- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, మే 18, ప్రభాతవార్త :** విజ్ఞానానికి వికాసానికి ద్వారాలు లాంటివి గ్రంథాలయాలు అనీ గ్రంథాలయ అధికారిణి కె. మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఆదివారం వేసవి పునశ్చరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె. మద్దమ్మ మాట్లాడుతూ ప్రతిరోజుగ్రంథాలయానికి రావడం వలన తెలియని విషయాలు తెలుసుకోవచ్చన్నారు. అలాగే విద్యార్థులు ఏకాగ్రతను అభివృద్ధిపరుచుటకు గ్రంథాల యాలు ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు రీడింగ్ సమయంలో కథల పుస్తకాలు చదువుకున్నారు. కలర్పేపర్స్ తో డిజైన్స్ తయారు చేశారు. పంచతంత్రకథలలో "గూనివాడ కథను విద్యార్థుల చేత చదివించి దాని భావమును గ్రంథాలయ అధికారిణి కె. మద్దమ్మ వివరించారు. విద్యార్థులు క్యారమ్స్, స్కిప్పింగ్, క్రికెట్ ఆటలు అడుకున్నారు. విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కె. మద్దమ్మ బిస్కెట్లు, చాక్లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు పాఠశాల సందర్శించారు.




**ఎమ్మిగనూరు రూరల్ మే 18ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండలం జవహర్ నవోదయ పాఠశాల నందు జెఎన్వి, అలుమ్నీ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ బ్యాచ్లకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమావేశం నిర్వహించగా పరస్పర పరిచయాలు, అనుభవాల పంచుకోవడం, ట్రస్ట్ ప్రణాళికలపై చర్చలు జరిగాయి. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రమేష్ సాగర్, బోర్డు సభ్యులు క్రాంతి నాయుడు, ట్రస్ట్ లక్ష్యాలు, కార్యకలాపాల, భవిష్యత్తు ప్రణాళికలను వివరిస్తూ వాలంటీర్లను ఆహ్వానించారు. లీగల్ సెల్, మహిళా సెల్, గ్రీవెన్స్ సెల్, హెల్త్ కేర్ సెల్, ప్లేస్మెంట్ సెల్ ఇతర సెల్స్ ఏర్పాటు ప్రిన్సిపాల్, అలుమ్ని ఆధ్వర్యంలో సోషల్ మీడియా ప్రారంభించడం జరిగింది. విద్యా మార్గదర్శకత, పాఠశాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రిన్సిపాల్, అలుమ్ని వివరాలు ఇచ్చారు. కార్యక్రమం చివర్లో 10, 12వ తరగతి టాప్ మార్కులు వచ్చిన విద్యార్థినులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించి, అలుమ్ని సభ్యులతో 12వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సెషన్ నిర్వహించబడింది. ఈ సందర్శన పూర్వ విద్యార్థులు, పాఠశాల మధ్య బంధాన్ని బలపరిచే దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భాష, సతీష్, మధుమతి, అర్జున్, ప్రగతి, సాయి కృష్ణ, రవి, శశి కుమార్, ఉమా మహేష్, రెహ్మాన్, అబ్దుల్, జ్యోతి, దీప్తి, బాబూరావు, పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించాలి

**: ఇంచార్జ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ ను కోరిన బుడగ జంగాల సంఘం నాయకుడు రామాంజనేయులు**



**హోళగుంద, మే 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుంద లోని విద్యుత్ సబ్స్టేషన్ పక్కనే ఉన్న బుడగ జంగాల కాలనీలో విద్యుత్ తీగల సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బుడగ జంగల రామాంజనేయులు ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ తనయుడు గిరిమలేష్ గౌడ్ ని కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది కాలంగా విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయనీ కాలనీలో దాదాపు 100 కుటుంబాలు పైగా పూరిగుడిసెలు, రేకుల ఇల్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారనీ ఈ కాలనీలో ఉన్న హై వోల్టేజ్ 11 కేవీ విద్యుత్ తీగల వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. విద్యుత్ తీగల నుండి భారీ ఎత్తున మంటలు చెలరేగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిప్పులు పూరిగుడిసెలపై పడి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని కాలనీవాసులు ఆందోళనలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకొని సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఇంచార్జ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ స్పందిస్తూ విద్యుత్ ఏఈ, డి ఈ, సంబంధిత ఉన్నత అధికారులు దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# మానవత్వం చాటుకున్న మిత్ర బృందం



**నందికొట్కూరు, మే 18, ప్రభాతవార్త:**
తమతో కలిసి చదువుకొని అనతికాలంలోనే కానరాని లోకాలకు వెళ్ళిన తమ స్నేహితుని కుమార్తె వివాహానికి మిత్ర బృందం కలిసి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోనని వడ్డెమాను గ్రామానికి చెందిన సగినేల స్వామలు ఇటీవలే మృతి చెందాడు. ఆయన కుమర్తె వివాహానికి మిత్రబృందం సగినేల సుబ్బన్న, పబ్బతి రమేష్, గాదె దాసు, గుడిసె నాగేంద్ర, సతీష్లు సి..ఎస్.ఐ. చర్చి ఫాస్టర్ కిరణ్చేతుల మీదుగా వారి ఆర్థిక సహాయం అందజేశారు.

# ప్రసాద్ ఆశయసాధనకు కృషి




**చాగలమర్రి, మే 18, ప్రభాతవార్త**
ఎస్టియు జిల్లా అధ్యక్షులు మౌలాలి ఆధ్వర్యంలో స్వర్గీయపోతినేని ప్రసాద్ సంస్మరణసభ ఆదివారం చాగలమర్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ ప్రసాద్ ఉమ్మడి కర్నూలు జిల్లాకు అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. ఉపాధ్యాయులకు ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆశయసాధనకు అందరం కలిసికట్టుగా కృషిచేయాలని కోరారు. చురుకుగా పనిచేయడంతో పాటు ఉన్నతభావాలు కలిగిన వ్యక్తి మన నుంచి శాశ్వతంగా దూరం కావడం బాధాకరమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి మల్లూరు రఘునాథరెడ్డి మాట్లాడుతూ నిరంతరం ఉపాధ్యాయ సేవలో ఉన్న వ్యక్తి అనారోగ్యంతో మరణించడం తమను ఎంతో బాధకు గురిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, శివశంకర్, జిల్లాప్రధాన కార్యదర్శి అజాంబేగ్, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివిఎస్. ప్రసాదరెడ్డి, శివశంకరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అమీర్బాష, మహబుబ్బాష, శ్రీనివాసులు, మండల అధ్యక్షులు మస్తాన్బాష, ఆర్థికకార్యదర్శి మాబుహుసేన్బాష, శేషాద్రి, నారాయణరెడ్డి, సురేషప్ప, అంబటిరాజా, పద్మావతి, నాగరత్న, సావిత్రిఇ గురుచంద్రుడు, ప్రసాద్ కుమారుడు జయచంద్ర, తిరుమలదాసు, నిరంజన్, ఎం. ప్రసాద్, వెంకటప్రసాద్లు పాల్గొని ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి కుటుంబీకులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం పెదపాడులో

**కల్లూరు, మే 18, ప్రభాతవార్త:** పెదపాడు గ్రామ జడ్పీ హైస్కూల్లో 1999-2000 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మయ సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల తరువాత టెన్త్ విద్యార్థులు అందరు ఒకచోట కలుసుకోవడం ఒకరికొరకు అప్యాయంగా పలకరించుకోవడం ఆనందంలో మునిగిపోయారు. ఈకార్యక్రమంలో విద్యాబుద్దలు నేర్పించిన ఉన్నత శిఖరాల్లో నిలబెట్టిన గురువులను ప్రభావతి, సావిత్రి, కృష్ణారెడ్డి, శశిఫణి శర్మ, పద్మావతిలను శాలువ పూలమాలలతో సత్కరించి వారి ఆశీర్వాదం పొందారు. ఈసందరభంగా విద్యార్థులు పెదపాడు జడ్పీ హైస్కూల్కు ఏమైనా మంచి కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడు ముందుంటామని తెలిపారు. స్కూల్ డేస్ను గుర్తుచేసుకొని విద్యార్థులు తమ కుటుంబంతో ఆనందంగా గడిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జాఫర్ మరియు సత్యసాయి, మద్దిలేటి, రాజన్న, వెంకటేశ్వర్లు, లోకేష్, నాగరాజు, రవి, రాముడు, శ్రీనివాసులు, చాకలి శ్రీను, ఆశోకు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కళారాధన నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**- అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మధుసూదన్రావు, డాక్టర్ రవికృష్ణ**



**నంద్యాల టెక్కె, 18 మే, ప్రభాతవార్త:**
నంద్యాలలోని మధుమణి నర్సింగ్హోం సమావేశ భవనంలో జరిగిన కార్యక్రమంలో కళారాధన వార్షిక సర్వసభ్య సమావేశంలో రెండు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ సి. మధుసూదన్రావు, కార్యదర్శిగా డాక్టర్ జి. రవికృష్ణతో పాటు వివిధ విభాగాలకు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా గత 25 సంవత్సరాలుగా కళారాధనకు, కళారంగానికి సేవలు అందించి దివంగతులైన 30మంది కళాకారుల కళాసేవలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళులర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ మధుసూదన్రావు మాట్లాడుతూ నంద్యాలలో కళలను, కళాకారులను ప్రోత్సహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సృజనాత్మకను వెలికి తీయాలనే సదాశయంతో 2000 సంవత్సరంలో 300మంది కళాకారులతో కళారాధన స్థాపించామని, 25సంవత్సరాలు సుదీర్ఘకాలం కార్యక్రమాలను నిరంతరం క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ కళారాధన నిర్వహించిన కార్యక్రమాలను వివరించగా సభ్యులు వాటిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం డాక్టర్ రవికృష్ణను సన్మానించారు.

# కులాలు అహేతుకం మతాలు నిషిద్ధం



**కర్నూలు విద్య, మే 18, ప్రభాతవార్త:**
దైవజ్ఞానం ప్రకారం కులాలు అహేతుకమని మతాలు నిషిద్ధమని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక వారు పేర్కొన్నారు. శనివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కర్నూలు, కల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నగరంలోని శరీర్ నగర్ప్రాంతంలో త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశ్యంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని జీవాత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతమని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మనుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కల్లూరు కమిటీ, కర్నూలు కమిటీ అధ్యక్షుడు సభ్యులు పురుశోత్తమ్, నాగయ్య, కళ్యాణ్, శివ, గంగాధర్, ఓబులేసు, ఈశ్వరయ్య, ప్రభోద, భరత్, నాగసుంకన్న, అక్షిత్, అవినాష్, హేమచంద్ర, ఆనంద, లత, ప్రియాంక, మౌనిక, శ్రీదేవిలు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యారంగాన్ని నిర్వీర్యముచేయవద్దు-యస్టీయు




**కోవెలకుంట్ల. మే 18, ప్రభాతవార్త**
సంస్కరణల పేరుతో తీసుకుంటున్ననిర్ణయాలుప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని యస్టియు రాష్ట్ర అద్యక్షులు ప్రదానకర్యాదర్శులు యల్సాయిశ్రీనివాస్, మల్లు. రఘునాదరెడ్డిలు అవేదన వ్యక్తం చేశారు. అదివారము కోవెలకుంట్ల పట్టణంలోని యస్టియు కార్యాలయంలో రాష్ట్ర నాయకులు గంగుల వెంటకశివప్రసాదరెడ్డి అద్యక్షతన యస్టియు సమావేషము నిర్వహించారు. ఈసందర్బముగా రాష్ట్ర నాయకులు, సాయిశ్రీనివాస , రఘునాదరెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలుభిన్నాప్రాయం వ్యక్తం చేసిన అంశాలపై సమీక్షచేయకుండా ఉత్తర్వులు ఇవ్వడముసరైంది కాదని తెలిపారు. అంతే కాకుండా ఉపాద్యాయసంఘాల ఏకాభిప్రాయంప్రకారమే విద్యారంగంలో సంస్కరణలు చేశామని అదికారులు ప్రభుత్వ ప్రతినిదులు వ్యాక్యానించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. కొత్త పాఠశాలల ఏర్పాటులో బదలీల్లో అసంబద్ధనిర్ణయాలకు నిరసనగా మే 21వ తేదిన అన్ని జిల్లాడిఈఓ కార్యాలయాలను ఉపాద్యాయ సంఘాల ఐక్యవేదిక అద్వర్యంలో ముట్టడిస్తున్నామని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతము చేయాలని ఉపాద్యాయులకు పిలుపు ఇచ్చారు. ఉన్నత పాఠశాల్లో1.30నిష్పత్తిప్రకారము అనగా 45మంది విద్యార్థులు దాటిన తరువాతరెండవ సెక్షన్ను ఏర్పాటు చేయాలని కోరారు. సమాంతర మాద్యము కొనసాగిస్తూఉపాద్యాయులను నియమించాలని కోరారు. ఉపాద్యాయులను నియమించుటలో పాటశాలల వారీగా తేడాలు చూపవద్దని కోరారు. ఉపాద్యాయ సంఘాలు ప్రతిపాదించిన డిమాండ్లను పరిస్కారించాలని లేనిచో ఉద్యామాన్ని తీవ్రతరము చేస్తామని హెచ్చరించారు. సమావేషములో నంద్యాలజిల్లా అద్యక్ష, కార్యదర్శులు డిమౌళాలి, యం. అజంబేగ్ కడప జిల్లా శాఖ అద్యక్షులు ఇలియాస్భాష, సీనియర్ నాయకులు వై. వెంకటరామిరెడ్డి జిల్లా సహాయఅద్యక్షులు వై. సుబ్బయ్య, వై, శ్రీనివాసులు మండల శాఖ బాద్యులు సుబ్బారెడ్డి శ్రీరామమూర్తి, మహబూబ్వలి, ప్రసాదు, ఓబులేసు, షరీఫ్, రవికుమారు, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**

**- ఎగ్జామ్ చీఫ్ హుసేని**

**హాలహర్వి, మే18, ప్రభాతవార్త;** పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎగ్జామ్ చీఫ్ హుసేని తెలిపారు. మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సోమవారం నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 280 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ఉదయం 9;30 గంటల నుంచి మధ్యాహ్నం 12;45 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# తొలకరి వానలొచ్చాయి.. పొలం పనుల్లో అన్నదాత..!

- ముందుగా వచ్చిన నైరుతి రుతుపవనాలకు చిగురించిన ఆశలు
- విత్తన సాగులో సన్నద్ధమైన రైతులు
- సీడ్స్ విత్తనాల విక్రయాలకు పోటీ పడుతున్న డీలర్లు



**కోడుమూరు,మే 18, ప్రభాతవార్త :** గత ఏడాదిల్లాగానే ఈ ఏడాది కూడా ముందుగా నైరుతి రుతుపవనాల రాకతో గత మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురవడంతో అన్నదాత వ్యవసాయ పనుల్లో నిమగ్న మైంది. మరి కొన్ని చోట్ల ఇది వరకే పొలం పనులను సిద్ధం చేసుకున్న రైతులు విత్తన సాగుకు సిద్ధమయ్యారు. ఈ ప్రాంతంలో అధిక శాతం పత్తి పంటలనే విరివిగా సాగు చేసుకుంటువస్తున్న విషయం తెలిసిందే. అయితే గత ఏడాది ఈ పంటపై రైతులకు ఆశించిన మేరకు దిగుబడులు రాక పోవడంతో కొంత నిరుతా హాన్ని మిగిల్చిందనే చెప్పాలి. ఈ ఏడాదైన ఆశించిన దిగుబడులను సాధించేందుకు అధిక శాతం రైతులంతా పత్తి పంటలనే సాగుచేసేందుకు నిమగ్నమయ్యారు. అలాగే ఇదే పంటతో పాటు మరి కొంత మంది రైతులు ఆముదం పంటలను విరివిగా సాగు చేసుకుంటున్నారు. ఆదివారం కోడుమూరు మండలంలోని ఆయా గ్రామాలల్లో రైతులు పత్తి పంటలను విరివిగా సాగు చేసుకునే పనిల్లో బిజీ అయ్యారు.

**విత్తనాల కోసం సీడ్ దుకాణాల దగ్గర గుమికూడుతున్న రైతులు :** ముందస్తుగా ప్రారంభమైన వానలకు అంతటా రైతులను పంటలను సాగు చేసుకునే పనిలో బిజీ అయ్యారు. సాగు చేసుకున్న పంట పొలాలల్లో గంపెడు ఆశలతో విత్తన సాగుకై విత్తనాల కోసం గత రెండు రోజుల నుంచి కోడుమూరు పట్టణంలో ఉన్న సీడ్స్ డీలర్ల దుకాణాను ఉదయం 6.00 గంటలకే తెరిచి ఉంటున్నారు. ఆయా గ్రామాల నుంచి వచ్చే రైతులు కూడా ఉదయమే విత్తనాల కోసం కోడుమూరుకు చేరుకొని దుకాణాల దగ్గర రైతుల తాకిడి కనిపించింది. అలాగే వీటితో పాటు ఎరువుల దుకాణాల దగ్గర కూడా రైతులు ఎరువుల కోసం ఎగబడుతున్నారు. అయితే రైతుల అవసరాలను ఆసరాగ చేసుకొని సీడ్స్ దుకాణదారులు నాసిరకం విత్తనాలను విక్రయించి సొమ్ముచేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి వాటిపై స్థానిక వ్యవసాయ అధికారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# నల్లమల అడవిలో ప్రకృతిలో పండిన ఈత పండ్లు..!

: ప్రతి సంవత్సరం వేసవి కాలంలో అందుబాటులోకి
: కొండ ఈత పండ్లతో ఆరోగ్యం
: అడవి ఫలాలతో అధిక లాభాలు

**ఆత్మకూరు,మే18,ప్రభాతవార్త:** పచ్చని అడవిలో ప్రకృతితో పండిన ఈత పండ్లు ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చి ఈ కొండ ఈత పండ్లతో ఆరోగ్యంతో పాటు అడవి పలాలతో అధిక లాభాలు ఉంటాయని తెలుస్తుంది. నల్లమల అటవీ ప్రాంతంలోని గిరిజన గూడెలలో నివశించే చెంచులు ఈ ఫలాలను సేకరిస్తారు. చిన్నగా ఉన్న ఈత చెట్లకు నల్లగా నలుపు రంగులో ఉంటూ మదురమైన తీపిని అందిస్తూ ఎలాంటి కల్తీ లేకుండా కొండ ఈత పండ్ల అమ్మకాలు కొనసాగిస్తారు. ఈత పండ్లు నల్లమల అటవీ ప్రాంతంలోని పెచ్చెర్వు, దట్టమైన అటవీ ప్రాంతంలో అదికంగా కనిపిస్తాయి. ఈ ఫలాల సేకరణ చేయాలంటే అటవీశాఖ అధికారుల అనుమతులు తప్పని సరిగ్గా ఉండాల్సిందే. వీటితో పాటు అడవిలో పండే ప్రకృతి ఫలాలు ఎన్నో గిరిజనులకు లాబాలు అందిస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కొండ ఈత పండ్లు ఆత్మకూరు పట్టణంలోని గౌడ్ సెంటరులో విక్రయాలు ఉపందుకున్నాయి. ఒకప్పుడు ఈ కొండ పండ్లను ఇళ్ళదగ్గరకు వచ్చి దొడ్డు బియ్యం కోసం అధికంగా పడికి పడి ఈత పండ్లు అమ్మే వాలు ప్రస్తుతం వాతవరణం మార్పులచేత ప్రకృతిపండిన ఈత పండ్లకు పడి రూ.200లు ధర ఉండడం మరో విశేషం.



## భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ

కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నా : ఎం.పి బస్తిపాటి నాగరాజు



**ఎమ్మిగనూరు రూరల్ మే 18 ప్రభాతవార్త**

ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భక్త కనకదాసు విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి విగ్రహావిష్కరణ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ అన్ని కులాల, మతాలవారు ఆధరించ డంతోనే లక్షా పై చిలుకు ఓట్ల మెజార్టీతో ఎం.పి గా గెలుపొందా నన్నారు. కురువలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని , రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు రావాలన్నారు. రాజకీయాలకు అతీతంగా కురవలందరు కలసికట్టుగా ఐక్యమత్యంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఇక ఏ సమస్య వచ్చిన తన వద్దకు వస్తే, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎం.పి భరోసా ఇచ్చారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఎం.పి నాగరాజు కు టీడీపీ శ్రేణులు, కురువ సంఘం నాయకులు , గ్రామస్థులు భారీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకట రాముడు, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు,కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్ఏ




**మంత్రాలయం,మే 18,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన వైసిపి నాయకులు వడ్డే బాలరాజు,రామకృష్ణలు గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు.వారి ఆరోగ్య వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే మీరు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాక్షించారు.మీ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉ ంటామని ఎంఎల్ఏ హామీ ఇచ్చారు.వీరివెంట వైసిపి మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి,జనార్ధన్‌రెడ్డి,సర్పంచ్ భీమయ్య,వడ్డే నారాయణ,దశరథరెడ్డి తదితరులు ఉన్నారు.

## తుగ్గలి లో వజ్రం లభ్యం

**తుగ్గలి,మే 18,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలో ఓ వ్యక్తికి వజ్రం లభ్యమైంది. గత రెండు రోజులుగా మండలంలో వర్షం కురుస్తుండడంతో తుగ్గలి పొలాల్లో కొంత మంది వెతుకుతుండగా ఒకరికి వజ్రం దొరికింది. దానిని జొన్నగిరికి చెందిన వజ్రాల వ్యాపారి దగ్గరకు వెళ్ళగ రూ.1.5 లక్షలకు కొనుగోలు చేసినట్లు తెలిసింది. అయితే ఈ వజ్రం విలువ మార్కెట్‌లలో దాదాపు ఐదు లక్షల వరకు ఉండవచ్చునని గ్రామంలో చర్చించుకుంటున్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజాపిర్యాదుల కార్యక్రమము



**నంద్యాల, మే 18,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నేడు ప్రజా పిర్యాదుల కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు కలెక్టరు జి.రాజకుమారి ఒక ప్రకటనలో చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో అన్ని శాఖల జిల్లా అదికారులు ఉదయం9.30కి హజరు కావాలని అమె చెప్పారు. కలెక్టరు కార్యాలయంలోనే కాకుండా డివిజన్, నియోజక వర్గం, మండల స్థాయిల్లో కూడా ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు అమె చెప్పారు. ప్రజలు మీమీ మండలాల్లో పిర్యాదు చేసిన సరే మీ దరఖాస్తు అన్‌లైన్‌లో నమోదు కావడము జరుగుతుందని చెప్పారు. వాటిని కూడా తాను పర్యవేక్షిస్తామని అయన చెప్పారు

## భక్తులతో కిటకిటలాడిన దేవరగటు



**హోళగుంద మే18, ప్రభాతవార్త;** దేవరగట్టులో ఆదివారం సంద ర్భంగా శ్రీ మళమాల్లేశ్వర స్వామి దర్శించునందుకు దేవాలయం భక్తులతో కిటికిటలాడింది మాల మల్లేశ్వర స్వామి వారికి ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ చేపట్టినట్లు అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి లు తెలిపారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ గిరి పైకి ఎక్కారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదాన్నం ఏర్పాటు చేశారు

# వెంకటేశులు హత్యకేసులో ముద్దాయి అరెసు : పత్తికొండ డిఎస్‌పి



**ఆలూరు రూరల్, మే 18, ప్రభాతవార్త**

హాలహర్వి మండలం అమృతాపురం గ్రామానికి చెందిన పెద్దవెంకటేశులు గతనెల 25న సిద్దాపురం రోడ్డుమీదుగా తనచేనుకు వెళ్తుండగా కాపుకాచి వేడకొడవళ్లతో హత్యచేసినట్లు కేసు నమోదైంది. ఈ హత్యకేసుకు సంబంధించి ఆరుగురు ముద్దాయిలు ఉండగా ఒకరిని అరెస్టు చేసినట్లు పత్తికొండ డిఎస్‌పి వెంకటరామయ్య తెలిపారు. ఈమేరకు ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాలహర్వి మండలం అమృతాపురం గ్రామానికి చెందిన మృతుడు పెద్దవెంకటేశు అదే గ్రామానికి చెందిన సోమన్నలు బంధువులు కాగా మృతుడు పెద్దవెంకటేశు వడ్డీలకు డబ్బులు ఇచ్చేవారన్నారు. ఇందులో భాగంగా సోమన్నకు వడ్డీకి డబ్బులు ఇచ్చి ప్రామిసరి నోటు రాయించుకున్నా రన్నారు. సోమన్న కొంత డబ్బు తిరిగి కట్టినా ప్రామిసరినోటు తిరిగి ఇవ్వకుండ డబ్బు కట్టలేదని కోర్టులో కేసు వేశారన్నారు. ఇదే కాకుండ ఇరుకుటుం బాల మధ్య గొడవలున్నాయన్నారు. ఈ కారణంతో సోమన్న గ్రామం వదిలి అనంతపురం జిల్లా శెట్టూరుకు వెళ్లి అక్కడే పొలం కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తు న్నారన్నారు. మృతుడు పెద్దవెంకటేశు సోమన్నను వదలకుండ డబ్బులు కట్టమని అడుగగా నీకు బాకీ లేని అని చెప్పినారన్నారు. దీంతో అమృతాపురం గ్రామంలో ఉన్న సోమన్న పొలమును మృతుడు వెంక టేశు దౌర్జన్యంగా ఆక్రమించుకుని వ్యవసాయం చేస్తున్నారన్నారు. దీంతో సోమన్న తనకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకునే క్రమంలో వెంకటేశును చంపాలని నిర్ణయించాడన్నారు. ఇందుకు అదే గ్రామానికి చెందిన నటరాజగౌడ్ ద్వారా హోళగుంద గ్రామస్తుడు చాకలినాగరాజు, కర్నాటక రాష్ట్ర ఉత్తనూరుకు చెందిన బోగప్పలతో రూ.2లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. సోమన్న తన బావమరిది ధనుంజయ, అమృతాపురానికి చెందిన ఈరన్నల సాయంతో పెద్ద వెంకటేశును హత్యాచేశార న్నారు. ఈ కేసుకు సంబంధించి ముద్దాయి కంటినేని సోమన్నను శనివారం రాత్రి అరెస్టు చేశామన్నారు. ఈ కేసులో మిగిలిన ఐదుగురు ముద్దాయిలు చాకలి నాగరాజు, బోగప్ప, నటరాజగౌడ్, ధనుంజయ, హరిజన్న ఈరన్నలను అరెస్టు చేయాల్సింది ఉందని డిఎస్‌పి వివరించారు. డిఎస్‌పి వెంకటరామయ్య, సిఐ రవిశంకర్‌రెడ్డి, హాలహర్వి ఎస్ఐ చంద్ర, ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాషలు పాల్గొన్నారు.

## వృషభరాజముల బండలాగుడు పోటీలు ప్రారంభం

- పోటీలను ప్రారంభించిన ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ



**చాగలమర్రి, మే 18, ప్రభాతవార్త**

చాగలమర్రి పట్టణ సమీపంలో ఉన్న హజరత్‌కట్టమీది దస్తగిరిస్వామి ఉరుసు మహోత్సవం సందర్భంగా నిర్వహించిన వృషభరాజముల బండలాగుడు పోటీలను ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్గాకమిటీ సభ్యులు మౌలాలిఅనీఫ్‌లు మాట్లాడుతూ ఈ పోటీల్లో 13జతల వృషభరాజములు పాల్గొంటున్నాయన్నారు. మొదటిబహుమతి రూ.40వేలు కొలిమిషరీఫ్, రెండవబహుమతి రూ.30వేలు టిడిపి మండల కార్యదర్శి ముల్లాఅలాంసాప్‌గారిఅనీఫ్, మూడవబహుమతి రూ.25వేలలో రూ.15వేలు నగళ్లపాటిచిన్నరాముడు, మరో రూ.10వేలు గాడిదాదాపీర్, నాలుగవ బహుమతి కొలిమిహుసేన్‌వలి,ఎంపిటిసి ఇంచార్జి టిడిపి కొలిమిహుస్సేన్‌బాష, ఐదవబహుమతి రూ.15వేలు జమ్మలమడుడు విశ్రాంత ఉపాధ్యాయులు హుస్సేన్, ఆరవబహుమతి రూ.10వేలు అలాంసాగారిరఫీ, ఏడవ బహుమతి నసిరుద ఈద్దగ్గిరి ఇమాంహుసేన్, ఎనిమిదవ బహుమతి ప్లైవుడ్ దాదాపీర్, తొమ్మిదవ బహుమతి రూ.5వేలు నాజరుద్దీన్‌గారి మహబ్‌బాస, 10, 11బహుమతులు రూ.4వేలు, 2వేలు వీరమ్మగారి రహంతుల్లా, చెంబుల మహబుబ్‌బాషలు అందిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రమైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష, నాయకులు చల్లానాగరాజు, కొలిమిహుసేన్‌వలి, కొలిమిషరీఫ్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణం

- తొలిరోజు ఘనంగా తృతీయ వార్షికోత్సవ వేడుకలు





**రుద్రవరం, మే 18, ప్రభాతవార్త**

మండలపరిధిలోని వెలగలపల్లె గ్రామపొలిమేరలో రుద్రవరం-అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వర స్వామి, మానస సరోవరలింగేశ్వర స్వాముల తృతీయ వార్షికోత్సవ వేడుకలను తొలిరోజైన ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతిపూజ, కలశపూజ, హోమయజ్ఞాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పార్వతీపరమేశ్వరుల కళ్యాణాన్ని వేదపండితుల మంత్రోచ్ఛారణ మధ్య భారీగా హాజరైన భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు వేడుకలకు హాజరై భక్తిని చాటుకున్నారు. తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న వారందరికీ ఆలయచైర్మన్ సింగతల మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎల్‌వి.రంగనాయకులుశెట్టి, కోశాధికారి కానాల ఈడిగనరసింహులు, కమిటీ సభ్యులు అల్పాహారంతో పాటు భోజనసదుపాయం కల్పించారు.

# సైనికా...సలాం..!

-దేశంకోసం మెమంతా
-కోసిగిలో 500 మీ.జెండాతో ర్యాలీ



**కోసిగి,మే 18,ప్రభాతవార్త:** దేశంకోసం సైన్యం,,సైన్యంకోసం మనంఅనే నినాదాలతో కోసిగి హోరెత్తింది.ఉగ్రవాద చర్యలకు ప్రతికారంగా పాకిస్తాన్‌పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంతమయ్యాయని మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.ఆదివారం సాయంత్రం మంత్రాలయం నియోజకవర్గం స్థాయిలో మండల కేంద్రమైన కోసిగిలో టిడిపి కూటమి ఆధ్వర్య ంలో తిరంగా యాత్ర వందలమంది పౌరులతో నిర్వహించారు.స్థానిక మార్కండేయస్వామి దేవాల యం నుండి వాల్మీకి సర్కిల్ వరకు సీనియర్ నాయకులు ముత్తారెడ్డి,రామిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతబూని తిరంగా ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి సర్కిల్‌లో మానవహారం ఏర్పాటుచేసి దేశంకోసం పోరాడి అసువులు బాసిన వీర జవాన్‌లకు రెండు నిమిషాలు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ పహల్గామ్‌లో టూరిస్ట్‌లపై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడికి ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌పై భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పెద్దఎత్తున ప్రపంచ దేశాలనుండి మద్దతు లభించిందన్నారు. ముఖ్యంగా ప్రధామంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారత ప్రజల సహకారంతో ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం గర్వకారణమ న్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్ చేతిలో వీరమరణ ం పొందిన మన జవాన్‌లకు భారత ప్రజలందరూ నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. దేశాని న్ని కాపాడుకోవడం కోసం ప్రతిపౌరుడు సైని కుడిలా మారడానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారతదేశ ఐక్యత చాటడంకోసం భారత గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు తిరంగా యాత్ర వందలాది మందితో నిర్వహించామ న్నారు. ఈకార్యక్రమంలో నాయకులు తోవి రామకృష్ణ,అయ్యన్న,వక్రాని వెంకటే శ్వర్లు, జక్కనిగేని వెంకటేశ్వర్లు,నాడుగేని తాయన్న, చావడి వెంకటేశ్,బసలదొడ్డి ఈరన్న,చింతనగేని నరా స రెడ్డి.జ్ఞానేష్,హోళగుంద కోసిగయ్య,సురేష్ నాయుడు,సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ నాయకుడికి మాతృ వియోగం..

- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే విరూపాక్షి



**హాలహర్వి, మే18, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు బాపురం చెన్నప్ప తల్లి ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈయన వెంట వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు కృష్ణమూర్తి, శివరాజు, వీరభద్రగౌడ్ తదితరులు ఉన్నారు.

## నివాసం ఉంటున్న వాళ్లకి పట్టాలు మంజూరు చేయాలి.

: మంత్రి లోకేష్ ను కోరిన వెంకటేష్



**ఆదోని మే 18 ప్రభాతవార్త :** బసాపురం గ్రామంలోని ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ మంత్రి నారా లోకేషను కోరారు మంగళగిరి లో మొన్న జరిగిన పేదలకు పట్టాభిషేకం పట్టాల పంపిణీ స్ఫూర్తితో యువనాయకులు నారా లోకేష్ అదే స్ఫూర్తితో నాలుగు దశాబ్దాలుగా 104 బసాపురం గ్రామంలో నివసిస్తున్న ఎస్సీ ఎస్టీ పేదలకు భూసేకరణ ద్వారా ఇంటి పట్టాలు మంజూరు చేయా లని గుత్తి పర్యటన సందర్భంగా యువ నాయకుడు భవిష్యత్తుకు భరోసా అయినటువంటి లోకేష్ కి వివరించడం జరిగింది మా గ్రామ ప్రజల సమస్య పై ఆయన సానుకూలంగా స్పందిస్తూ మా ఊరి సమస్య పరిష్కారం కొరకు భరోసా ఇవ్వడం జరిగింది

## ఓటిడిపి నాయకుడిని పరామర్శించిన ఎంఎల్ఏ అఖిలప్రియ



**చాగలమర్రి, మే 18, ప్రభాతవార్త**

చాగలమర్రి పట్టణంలోని న్యూబిల్డింగ్ కాలనీలో ఉన్న నాలుగవ ఎంపిటిసి జెట్టినాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ ఆదివారం చాగలమర్రిలోని ఆయన ఇంటికి చేరుకుని పరామర్శించి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. అధైర్యపడకుండ ధైర్యంగా ఉండాని ఎంఎల్ఏ సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష, కొలిమిహుసేన్‌వలి, కొలిమిషరీఫ్, చల్లానాగరాజు, జెట్టిబాలుడు, జెట్టిసురేష్, సాయి, రాజేంద్రప్రసాద్, గఫార్, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రవాణాశాఖమంత్రికి స్వాగతం పలికిన ఆర్‌టిఓ



**చాగలమ ర్రి, మే 18, ప్రభాతవార్త**

స్థానిక టోల్‌ప్లాజా వద్ద ఆదివారం రా ష్ట్రరవాణా యువజనక్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డికి జిల్లారవాణాశాఖ అధికారిణి ఐశ్వర్యరెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె పూలబోకెను మంత్రికి అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఆత్మకూరు పర్యటన సందర్భంగా మంత్రికి స్వాగతం పలికామన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండ బస్సులు నడిపేందుకు కృషిచేస్తామన్నారు. ఫాస్ట్ సర్వీసులను పెంచేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు
- సీఐ వంశీనాథ్



**దేవనకొండ, మే18, ప్రభాతవార్త;**

రౌడీషీటర్లు స త్ప్రవర్తనతో మెలగాలని దేవనకొండ సీఐ వంశీనాథ్ అన్నునరు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. రౌడీ షీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. మంచి నడవడికను అలవర్చుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.